బుద్ధ దేవ్ భట్టాచార్య మృతి కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటు

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు

విశాలాంధ్ర - విజయనగరం : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్ట్ పార్టీనేత బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆయన పెట్టుబడిదారీ విధానాలపై ఎన్నో పోరాటాలు చేసారని తెలిపారు. 1977లో తొలి సారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారనీ పశ్చిమ బెంగాల్ 7వ ముఖ్య మంత్రిగా సేవలందించా రన్నారని పేర్కొన్నారు. ఆయన మృతి కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటని తెలిపారు.

నిరాశ్రయుడైన వృద్ధుడుకు పెన్షన్ ఇప్పించండి : సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట మండల కేంద్రం రైల్వే స్టేషన్ వద్ద నివాసముంటున్న గులిపల్లి ప్రసాద్ పట్నాయక్ అనే వికలాంగ వృద్ధుడు నిరాశ్రయుడై కనీస అవసరాలు కూడా తీర్చుకోవాలని విధంగా ఉన్నారు వీరికి ఏ విధమైనటు వంటి ప్రభుత్వ పెన్షన్ రాకపోవడంతో జీవనాధారం కష్టతర మవుతున్న పరిస్థితి నెలకొన్నది ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు ఎస్.కోట మండల పరిషత్ కార్యాలయానికి ఆ వికలాంగ వృద్ధుడిని

తీసుకువెళ్లి మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి అయినటువంటి సాంబశివరావు వద్దకు ఈ సమస్యని తీసుకువెళ్లి వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరారు ఈ సందర్భంగా మండల అభివృద్ధి

అధికారి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నూతన పెన్షన్లు ఇంకను మంజూరు చేయలేదని మంజూరు చేసిన వెంటనే పెన్షన్ వచ్చే దిశగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల సిపిఐ కార్యదర్శి భీముడు పాల్గొన్నారు.

కెంబూరికి మంత్రి కొండపల్లి నివాళి

విశాలాంధ్ర - చీపురుపల్లి : మాజీ ఎంపి, మాజీ ఎంఎల్ఏ, టీడీపీ సీనియర్ నేత కెంబూరి రామ్మోహన రావు మృత దేహం వద్ద, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శ్రద్ధాంజలి ఘటించారు. కెంబూరి మరణవార్త తెలిసిన వెంటనే గురువారం ఉదయం మంత్రి శ్రీనివాస్ చీపురుపల్లి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి, నివాళు లర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మంత్రి వెంట టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, ఇతర నాయకులు ఉన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : స్థానిక చైతన్య డిగ్రీ కళాశాలలో మండల న్యాయసేవా సదస్సు ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు జరిగింది. మత్తు మందులు, మాదక ద్రవ్యాలు వాడకం వలన కలిగే నష్టాలు, శిక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేసారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సూరి దేముడు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతము నుండి యస్.కోట మీదుగా తరచుగా గంజాయి అక్రమరవాణా జరుగుతుందన్నారు. మంచివారితో స్నేహం చేయడం వలన ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండవచ్చన్నారు. ఎజిపి అల్లు సత్యాజీ మాట్లాడుతూ గంజాయి మత్తులో నేరాలు చేసిన నేరస్తులు గాని, బాధితులు గానీ రక్షణ కోసం చట్టాన్ని ఆశ్రయిస్తే, పరిహారాలు దక్కవచ్చునేమో గానీ జరిగిన నష్టాన్ని పూడ్చలేమన్నారు. తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడము ద్వారానే యువత చట్టాలను కూడా గౌరవించడము అలవడుతుందన్నారు. ప్రధాన వక్త ప్రథమశ్రేణి మరియు జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి మాట్లాడుతూ కాలపరిమితి దాటిన మందులు, ఔషధాలు కూడా డ్రగ్స్ కిందకే వస్తాయి, మితిమీరి ఏ మందును వాడినా వారిని డ్రగ్ అడిక్ట్ అనే అంటారన్నారు. ఉన్నత చదువులకు పట్టణాలకు వెళ్ళే విద్యార్థులు తమకు తెలియకకుండానే చెడు స్నేహితుల ద్వారా, రూమ్ మేట్స్ ద్వారా మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వాటికి బానిసలుగా మారే ప్రమాదముందన్నారు. యువత ఆత్మవిశ్వాసాన్ని, మంచి సంస్కారాన్ని పెంపొందించుకొని మాదక ద్రవ్యాల వాడుకకు దూరంగా ఉండాలని హితవు పలికారు. సీనియర్ న్యాయవాది గేదెల ప్రకాశరావు డ్రగ్స్ వాడకం వలన కలిగే నష్టాలను వివరించారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి బొడబళ్ళ సత్యన్నారాయణ సంధాన కర్తగా వ్యవహరించగా, కళాశాల ప్రిన్సిపాల్ చింతాడ సునీల్ వందన సమర్పణ చేసారు. న్యాయవాదులు వారాధి ఈశ్వరరావు, రావాడ సత్యన్నారాయణ, భూమిరెడ్డి రామారావు, టి.వెంకట రమణ, బొబ్బిలి రామకృష్ణ, బి.వెంకటరావు, పి.సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంవి రమణ సేవలు శ్లాఘనీయం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు

విశాలాంధ్ర - విజయనగరం : అనంతపురం జిల్లాకు చెందిన సీపీఐ సీనియర్ నాయకులు మాలపాటి వెంకట రమణ (82) మృతి పట్ల సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు సంతాపం తెలిపారు. ఎంవీ రమణ విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు భావజాలంతో పనిచేసేవారని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమంలో కీలకంగా పనిచేశారని తెలిపారు. నమ్మిన సిద్ధాం తానికి కట్టుబడి పనిచేసేవారనీ,క్రమ శిక్షణ కలిగిన నాయకునిగా పార్టీలో పేరొందారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసి ఎన్నికలు

విశాలాంధ్ర - లక్కవరపుకోట : మండలం లోని 52 ప్రభుత్వ పాఠశాలలో గురువారం జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా విద్యాశాఖ అధికారి మండల ప్రత్యేక అధికారి ఎన్ ప్రేమ్ కుమార్ తెలిపారు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్ సందర్శించి జరుగుతున్న ఎస్ఎంసి ఎన్నికలు పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుని ఎన్నికలు జరిపించామని ప్రాథమిక, 41 ప్రాథమిక పాఠశాల, మూడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, ఒకటి కేజీబీవీ, ఏపీ ఆదర్శ పాఠశాల, ఆరు జడ్పీ హైస్కూలు లో ఎన్నికలు ప్రశాంతంగా ఎంఈఓ సిహెచ్ కూర్మారావు, జి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిశాయని ఆయన తెలిపారు. దాసులపాలెంలో గ్రామ సందర్శన కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఎండిఓ కే రూపేష్, తహసీల్దార్ డీఎంజీఎస్ ప్రసాదరావు, గ్రామ పెద్ద ముచ్చకర్ల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల జ్యూట్ మిల్‌ని తక్షణమే తెరవాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెల్లిమర్ల జ్యూట్ మిల్‌ని తక్షణమే తెరవాలని శ్రామిక సంఘం అధ్యక్షులు చిక్కాల గోవిందరావు కోరారు. నెల్లిమర్లలో ప్రధాన కార్యదర్శి బేతా అప్పారావుతో కలిసి గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మిల్లు సమస్యపై డిప్యూటీ లేబరు కమిషనర్‌కి వినతిపత్రం అందించినట్లు చెప్పారు. మిల్లు తెరవాలని యాజమాన్యంతో సంప్రదింపులు చేస్తున్నా అదిఇదిగో అని వాయిదా వేసుకుని వస్తోందని చెప్పారు. తక్షణమే మిల్లు తెరిచి ఆరు రోజులులో కార్మికులందరికీ పని కల్పించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం 2023-24లో ఉద్యోగవిరమణ చేసిన కార్మికులకు పిఎఫ్ సెటిల్మెంట్ చేయాలని కోరారు. కార్మికుల గ్రాట్యూటీ సంబంధించి పోస్టు డేటెడ్ చెక్కులకు బ్యాంకులో నగదు జమచేయాలని కోరారు. ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు మొత్తం సెటిల్మెంట్ చేయాలని చెప్పారు. విలేకరుల సమావేశంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రెడ్డి సన్యాసినాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రపు సత్యనారాయణ, మెంబరు సముద్రపు అప్పారావు పాల్గొన్నారు.

శ్రీ గణపతి దత్తసాయి దేవాలయం ద్వాదశి వేడుకలు

విశాలాంధ్ర - గుర్ల : మండలంలోని గూడెం గ్రామంలో శ్రీ గణపతి దత్తసాయి దేవాలయం ద్వాదశి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రతిష్ట చేసిన నాటి నుండి పన్నెండేళ్లుగా ప్రతీ ఏటా ఆలయ కమిటీ వారు వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా గురువారం ద్వాదశి వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు. ఆలయ ధర్మకర్త దవళ శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతుల ఆధ్వర్యంలో సద్గురు శ్రీ సాయినాధునికి తెల్లవారు జామున 5 గంటలకు కాగడాల హారతినిచ్చారు. 6 గంటలకు సుప్రభాత సేవ చేశారు. 6:30కు దేవతార్చన చేయగా 8 కి మండపారాధన చేపట్టారు. సకల జనుల సౌకర్యార్థం 9 గంటలకు శ్రీ లక్ష్మి గణపతి హెూమములు నిర్వహించగా, ఉదయం 10 గంటలకు మూలవిరాట్ భగవాన్ శ్రీ సాయిబాబా విగ్రహానికి పంచామృతాలతో బాబా విగ్రహానికి అభిషేకములు చేశారు. అనంతరం 11 గంటలకు బంతి, జాజి, గులాబీ,కనకాంబర పుష్పాలు, తులసి దళాలతో ఆలయంలోని గర్భగుడికి పుష్పాలంకరణ చేశారు. 12 గంటలకి మధ్యాహ్న హారతినిచ్చి, భక్తులకు స్వామివారి దివ్య దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం 1 గంట నుండి అన్నసమారాధన కార్యక్రమం చేపట్టారు. బాబావారి ప్రసాద స్వీకరణకై గూడెం, పాలవలస, గుజ్జంగివలస, గుర్ల, పున్నపురెడ్డి పేట గ్రామాల భక్తులతో పాటు పలు ప్రాంతాల నుండి 3 వేలు వరకూ హాజరయ్యారు. గుర్ల మండల తహాశీల్దార్ పితాపురపు ఆదిలక్ష్మి, గరివిడి ఎల్ఐసి ఎస్బీఎమ్ విజయశ్రీ, మాజీ ఎంపీపీ వెన్నె సన్యాసినాయుడు, ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, కేవీ సూర్య నారాయణరాజు, పలు గ్రామాల వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖాధి కారులు, సిబ్బంది మందిరానికి చేరుకొని పూజించారు. సాయంత్రం 5 గంటలకు గ్రామ పుర వీధుల్లో తిరువీధి ఉత్సవం జరిపి, ఉత్సవ విగ్రహాలతో పల్లకి సేవ చేపట్టారు. గ్రామానికి చెందిన కొలాటం ట్రూప్ ఆధ్వర్యంలో చేసిన కొలాటం, జాన పద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 7 గంటలకు ధూప హారతి నిచ్చి, రాత్రి 10 గంటలకు పవళింపు సేవ చేశారు. అంతకముందు గురుస్వామి తోట వెంకట రావు ఆధ్వర్యమున సాయి మాలను ధరించి, 12 రోజులు పాటు భక్తి, శ్రద్దలతో కొంతమంది మాల ధారణ భక్తులు సాయి దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వరదా ఈశ్వరరావు, సర్పంచ్ యెజ్జిపురపు లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, రెడ్డి సూర్యనారాయణ (మిల్క్ మేన్), బూర్లి రాంబాబు,దవళ రమణ, రౌతు రమణ, తోట పైడినాయుడు, తిమనాన లక్ష్మునాయుడు తదితరలు పాల్గొన్నారు.

కెంబూరి మృతి తీరని లోటు

ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

విశాలాంధ్ర - విజయనగరం : బొబ్బిలి మాజీ ఎంపీ కెంబూరి రామ్మోహనరావు మృతికి రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు సంతాపం తెలిపారు. ఆయనతో గల అనుబంధాన్ని గుర్తు చేసుకు న్నారు. ఇటీవలే ఆయనతో మాట్లాడడం జరిగిందని, గతంలో ఆయనతో కలసి పని చేసిన సందర్భాలను గుర్తు చేసు కున్నామని పేర్కొన్నారు. ఎంపిగా, ఎమ్మెల్యే గా ఆయన ప్రజలకు మంచి సేవలందించారని తెలిపారు. ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కెంబూరి తపించేవారని పేర్కొన్నారు. కెంబూరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ర్యాగింగ్ నిరోధక చట్టం గురించి విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - డెంకాడ : ఈరోజు ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ర్యాగింగ్ నిరోధక చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాలేజీలో ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు తోటి విద్యార్థులతో స్నేహభావంతో మెలగాలని వారికి హితవు పలికారు ర్యాగింగ్ పాల్పడి వారి భవిష్యత్తులను నాశనం చేసుకోవద్దని సూచించారు ఒకవేళ ర్యాగింగ్‌కి ఎవరైనా పాల్పడితే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు ఫిర్యాదు చేయవచ్చునని తెలియజేశారు మరియు మాదకద్రవ్యాల జోలికి పోవద్దని మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని సూచించారు మాదకద్రవ్యాలు వాడిన అమ్మిన మరియు రవాణా చేసిన అట్టి వారిపై చాలా కఠినమైన శిక్షలు ఉంటాయని తెలియజేశారు అట్టివారికి బెయిల్ కూడా దొరకడం చాలా కష్టమని శిక్షలు చాలా కఠినంగా ఉంటాయని హెచ్చరించారు మాధకు ద్రవ్యాలు బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్త పడాలని వాటి జోలికి ఏమాత్రం పోవద్దని బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని మీ తల్లిదండ్రులకు మానసిక శోభకు గురి చేయవద్దని హితవు పలికారు మరియు వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు బైక్ పై వెళుతున్న వారు వారు వెనకన కూర్చున్న వారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని చిన్న వయసులోనే ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని వారికి హితవు పలికారు ఈ అవగాహన సదస్సులో జిల్లా సూపరింటెంట్ గారు శ్రీ వకుల్ జిందాల్ సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె విజయ కళ్యాణి ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ పీవీ సీతారామరాజు పాల్గొన్నారు మరియు అర్హులైన విద్యార్థులకు ఉచితంగా 52 హెల్మెట్లను పంపిణీ చేశారు.

రైతు సేవ కేంద్రంలో ఉచిత గర్భకోశ నివారణ కార్యక్రమం

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో నందిగాం రైతు సేవ కేంద్రం లో ఉచిత గర్భకోశ నివారణ కార్యక్రమం మరియు లేగా దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడింది అని గురువారం జిల్లా పశు వైద్యశాఖ అధికారి జగదీశ్ తెలిపిన వివరాలు మేరకు గర్భకోశ నివారణ కార్యక్రమానికి 27 ఆవులు మరియు 17 పడ్డలు మరియు కాల్ఫ్ ర్యాలీ కార్యక్రమానికి 28 ఆడ పెయ్యలు మరియు ప్రథమ చికిత్సకు గాను 18 పశువులు వచ్చాయి అని డిఎల్‌డిఎ. డా.జగదీశ్ తెలిపారు. 28 ఆడపెయ్యల లో ప్రథమ స్థానం గిరి జాతి ఆడ పెయ్య (9 నెలలు), ద్వితీయ స్థానం ఒంగోలు జాతి ఆడపెయ్య(15 రోజులు), తృతీయ స్థానం జెర్సీ జాతి ఆడ పెయ్య (6నెలలు) గెలి చాయి అని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఎ డా.జగదీశ్, బాడంగి డా. సతీష్, పొగిరి డా.దీపిక, ఉద్దవోలు డా. అరుణ మరియు నందిగాం గ్రామం లో ముఖ్య అతిథిగా మండల నోడల్ ఆఫీసర్ రామారావు, ఎంపిడిఓ, సర్పంచ్ అయిన అర్నేపల్లి గంగా మరియు గ్రామ పెద్దలు, పాడి రైతులు, ప్రజలు, ఏహెచ్ఏలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికై గ్రామ సందర్శన

విశాలాంధ్ర - రామభద్రపురం : గురువారం గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి గ్రామ సందర్శన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి గోవిందరావు అన్నారు. గురువారము తారాపురం గ్రామంలో మండల స్థాయి అధికారులతో కలిసి గ్రామ సందర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాల, సచివాలయము, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ లు ను సందర్శించడం జరిగింది. అలాగే ఏఏ సమస్యలు ఉన్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరమ్మ, తాసిల్దార్ సులోచన రాణి, మండల విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాదు, వ్యవసాయ అధికారి పెంటయ్య, పంచాయతీరాజ్ ఇంజనీరు రమేష్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీరు లక్ష్మి, హౌసింగ్ ఇంజనీర్, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, వీఆర్వో రాధా, సచివాలయ సిబ్బంది గ్రామ సర్పంచ్ ప్రతినిధి బి.సీతారాం, ఎంపీటీసీ ప్రతినిధి బి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్తు హైస్కూల్ యస్.యం.సి చైర్మన్‌గా ఏకగ్రీవం

విశాలాంధ్ర - మెంటాడ : మండల పరిధిలోని జి.టి.పేట గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాల యస్ ఎంసి ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. జి.టి.పేట జిల్లా పరిషత్ హైస్కూల్ కమిటీ చైర్మన్ గా టిడిపి సానుభూతి పరులు రెడ్డి దేవుడు ని విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంద జేశారు. ఈ సందర్భంగా దేవుడు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల భవిష్యత్తు కొరకు నా తరఫున కమిటీ తరఫున ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. పాఠశాల నిలిచిపోయిన అభివృద్ధి పనులను సకాలంలో జరిగే విధంగా మండల నాయకులు కలిసి అభివృద్ధి చేయడానికి తోడ్పడతానని ప్రతిరోజు పిల్లలకు పెట్టే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నిర్వాహకరాలు ఏర్పాటు చేస్తున్నారో లేదని తప్పనిసరిగా పర్యవేక్షణ చేసి అందులో ఉన్న లోపాలను గుర్తించి పునరావతం కాకుండా చూస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకటరావు, చౌక్కాకు సన్యాసి నాయుడు, కిలపర్తి దేవుడు, వెన్నెల స్వామి నాయుడు చౌక్కాకు చరణ్ కొరిపిల్లి అప్పలరాజు సిరిపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.దేవానంద్ జిల్లాకు రాక

విశాలాంధ్ర - విజయనగరం : మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ జిల్లాలో ఒక రోజు పర్యటన నిమిత్తం గురువారం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. గతంలో రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తిగా వున్న కాలంలో విజయనగరం జిల్లా పోర్టుఫోలియో జడ్జిగా పలు మార్లు ఆయన జిల్లాను సందర్శించారు. జిల్లాకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దేవానంద్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి, పలువురు న్యాయాధి కారులు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ హరీష్, కార్యదర్శి విజి.సంతోష్, సీనియర్ న్యాయవాది కెవిఎన్ తమ్మన్నశెట్టి, న్యాయవాదులు బొడ్డు సత్యనారాయణ, ఎల్.సత్య నారాయణ, ఎస్ఎస్ఎస్ఎస్.రాజు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర - డెంకాడ : పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలలో భాగంగా గురువారం డెంకాడ మండలంలోని 67 పాఠశాలలకు గాను 66 పాఠశాలలో చైర్మన్. వైస్ చైర్మన్. సభ్యులఎన్నుకోవడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు కేవీ రమణ వి శ్రీరాము తెలిపారు గుణుపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కోరం లేని కారణంగా వాయిదా వేసినట్లు తెలిపారు అలాగే 66 పాఠశాలలకు గాను 32 పాఠశాలలు ఏకగ్రీవం అయినట్లు తెలిపారు.

దేవాలయాల అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

జిల్లా బ్రాహ్మణ విభాగం సీనియర్ నాయకులు పేరి రామయ్య పంతులు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ న్యూస్ : దేవాలయాల అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యమని ధూప దీప నైవేద్యాల లకు పదివేలు కేటాయించడం హర్షనీయమని తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా బ్రాహ్మణ విభాగం సీనియర్ నాయకులు పేరి రామయ్య పంతులు గురువారం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బ్రాహ్మణులపై దేవాలయాలపై చేసిన దౌర్జన్యాలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని. చంద్రబాబు ప్రజాగలంలో అర్చకులకు ఇచ్చిన వాగ్దానం మేరకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడిన 50 రోజుల్లోనే ధూప దీప నైవేద్యాల నిమిత్తం ఇచ్చే 5000 ను10,000 కు పెంచారు రాష్ట్రంలో దేవాదాయ శాఖ కింద సుమారు 27.872 దేవాలయాలు ఉన్నాయి ప్రైవేట్ దేవాలయాలు 6 వేలువరకు ఉన్నాయి కొన్ని ఆలయాలు కనీసం అర్చకులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఉన్నాయి ధూప దీప నైవేద్యాలు ఇవ్వలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కమిటీ దేవాలయాల్లోని అర్చకులు దేవాదాయ శాఖ వెబ్సైట్లో పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా నోటిఫికేషన్ ఇచ్చారు అర్చకులు దేవాలయం పేరు అర్చకులు పేరు ఆధార్. ఫోన్ నెంబర్ తో సహా దరఖాస్తు చేసుకోవాలి అని సూచించారు ప్రభుత్వ నిర్ణయం పై అర్చక సంఘాలు అర్చకులు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని బ్రాహ్మణ సామాజిక వర్గ అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యమని తెలియజేశారు.

మాజీ ఎంపీ కెంబూరి మృతి

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా, బొబ్బిలి పార్లమెంటు సభ్యునిగా., ఈ జిల్లా వాసులకు సేవలు అందజేసిన మాజీ ఎంపీ చీపురుపల్లి నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కెంబూరి రామ్మోహన్ రావు (75) గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈయన విశాఖపట్నం నందు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతగా, ఆ పార్టీలో నిజాయితీగల నాయకుడిగా పేరుగాంచిన కెంబూరి రామ్మోహన్రావు మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు. చీపురుపల్లి లావేరు రోడ్ లోని కెంబూరి నివాసం వద్ద ఆయన మృతదేహాన్ని కార్యకర్తలు అభిమానులు సందర్శన కోసం ఏర్పాటు చేశారు. చీపురుపల్లి గరివిడి గుర్ల మేరక ముడి దాం మండలాలతో పాటు శ్రీకా కుళం జిల్లాలోని పలు మండలాల కార్యకర్తలు అభిమానులు బంధువుల సందర్శనార్థం మృతదేహాన్ని స్వస్థానంలో ఉంచారు. కేంబూరి మృత దేహాన్ని చూడడానికి చివరిసారిగా కన్నీటి వీడ్కోలు పలకడానికి వందలాది మంది అభిమానులు ఆ నివాసానికి తరలివచ్చారు.

జేఎన్టీయూలో చట్ట వ్యతిరేక బదిలీలు : జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర - విజయనగరం : మహాకవి , సంఘసంస్కర్త గురజాడ అప్పారావు పేరిట ఎంతో ప్రతిష్టాత్మకంగా 2021 లో నెలకొల్పిన జేఎన్టీయూ గురజాడ విశ్వవిద్యాలయం గత వైకాపా ప్రభుత్వ చర్యలతో తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. గురువారం ఆయన మీడియా తో మాట్లాడుతూ జేఎన్టీయూ కాకినాడ కి అనుబంధ కళాశాలగా ఉన్నటువంటి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విజయనగరం యూనివర్సిటీ హెూదా కల్పిస్తూ గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఆక్ట్ నెంబర్ 30 ఆఫ్ 2008 ను సవరణ చేసి జేఎన్టీయూ అమెండ్మెంట్ యాక్ట్ 22 ఆఫ్ 2021 ద్వారా జేఎన్టీయూ జీవీ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని, పేరుకి విశ్వవిద్యాలయం అయితే ఏర్పాటు చేశారు కానీ దానికి సమకూర్చవలసిన నిధులు, బోధన , బోధనేతర సిబ్బంది నియామకాలు ఏమి చేపట్టకుండా తీవ్రమైన నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ విశ్వవిద్యాలయానికి కావలసిన వసతులు సమకూర్చకపోగా అక్కడ నియమితులైనటువంటి బోధన, బోధనేతర సిబ్బందిని చట్ట వ్యతిరేక బదిలీలు చేశారని ఆరోపించారు. 2012వ సంవత్సరంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విజయనగరంకు మాత్రమే నియమితులైనటువంటి 41 మంది బోధనా

సిబ్బందిలో 21 మంది బోధన సిబ్బందిని , ఆరుగురు బోధనేతార సిబ్బందిని సవరణ చట్టం 22 ఆఫ్ 2021కి వ్యతిరేకంగా దొడ్డి దారిన జేఎన్టీయూకే కాకినాడకు గత పాలకాలు తరలించడం దారుణమన్నారు. ఈ వ్యవహారం మొత్తం గత ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమ చంద్రారెడ్డి కనుసన్నల్లో జరగటంతో ఈ విషయమై ఎంత మొరపెట్టుకున్నా ఉన్నత విద్యా మండలి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందన్నారు. సవరణ చట్టం 22 ఆఫ్ 2021 ప్రకారం బోధన , బోధనేతర సిబ్బంది బదిలీల గురించి ఎటువంటి నియమాలు లేనప్పటికీ ఈ బదిలీల వ్యవహారం అడ్డగోలుగా చేశారన్నారు. ఇలా జెఎన్టియు జీవి విజయనగరం యూనివర్సిటీ నుంచి జెఎన్టియుకె కాకినాడ యూనివర్సిటీకి బదిలీ అయినటువంటి బోధనా సిబ్బంది జేఎన్టీయూ జీవీ నుంచి ఎటువంటి రిలీవింగ్ ఆర్డర్ తీసుకోకుండానే జేఎన్టీయూకే కాకినాడలో చేరారన్నారు. 41 మంది బోధన సిబ్బందిలో 21 మంది బోధన సిబ్బందిని జేఎన్టీయూకే కాకినాడకి తరలించటం ద్వారా జెఎన్టియు జీవి లో చదువుతున్న వేల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు గాలికి వదిలేశారన్నారు. జేఎన్టీయుజీవీ లో ఏడు బి. టెక్ కోర్సులు , ఎనిమిది ఎం. టెక్ కోర్సుల్లో 2000 విద్యార్థులు చదువుతున్నారని, జేఎన్టీయూ విజయనగరంలో కొన్ని బ్రాంచిలలో అసలు రెగ్యులర్ టీచింగ్ ఫాకల్టీ లేరన్నారు. సివిల్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో అసలు ఫాకల్టీ లేరన్నారు. అలాగే ఇంగ్లీష్ సబ్జెక్ట్ టీచ్ చేయటానికి అసలు రెగ్యులర్ టీచర్స్ లేరన్నారు. బోధనా సిబ్బంది లేకపోవడంతో విద్యార్థి సంఘాలు కూడా త్వరలో ఆందోళనకు దిగడానికి సిద్ధమవుతున్నారన్నారు. ఈ చట్ట వ్యతిరేక బదిలీల వ్యవహారం పై ప్రభుత్వ పెద్దలు, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి వెనుకబడిన ఉత్తరాంధ్రలో స్థాపించబడిన ప్రతిష్టాత్మక జేఎన్టీయూజీవి విశ్వవిద్యాలయంలో చదువుతున్న వేల మంది పేద విద్యార్థుల భవిష్యత్తుకు న్యాయం చేకూర్చి , విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

సమస్యలు పరిష్కారానికి చర్యలు : మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర - బొబ్బిలి : జిల్లా కలెక్టర్ అంబేద్కర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వార్డు సంద ర్శన కార్యక్రమం పురపాలక సంఘం పరిధిలోగల 2వ వార్డు పాత బొబ్బిలిలో పల్లెం వారి వీధి హరిజన వీధిలో మున్సిపల్ కమిషనర్ లాలం రావలక్ష్మి సంబంధిత శాఖ అధికారులుతో నిర్వ హించారు. పల్లెం వారి వీధి మరియు హరిజన వీధి ఏరియాలలో హౌసింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ మరియు ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పౌష్టికాహారం ఏ విధంగా అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. పల్లెం వారి వీధిలో ప్రజలు రోడ్లు మరియు కాలువలు వేయించాల్సిందిగా కోరారు, పైప్ లైన్లు రోడ్డు నుండి బాగా దిగువకు ఉండటం వలన ఆ పిట్లలో లో దిగి నీరు పట్టుకోవాల్సి వస్తుందని వాటిని ఎత్తు చేయించాలని ప్రజలు కోరారు. హరిజన వీధిలో ఎప్పటినుండో ఉంటున్న సుమారు 70 కుటుంబాలు వారి యొక్క ఇల్లు శిలావస్థకు చేరి పూర్తిగా పడిపోయే స్థితిలో ఉన్నాయని ప్రభుత్వం వారు లోను మంజూరు చేసినచో ఆ ఇళ్లను తిరిగి నిర్మించుకుంటామని కోరగా అసిస్టెంట్ ఇంజనీర్ హౌసింగ్ డిపార్ట్మెంట్ వారు తో మాట్లాడి అర్హతను బట్టి లోన్ మంజూరు చేయాలని ఆదేశించారు. కమ్యూనిటీ టాయిలెట్ వద్ద బోర్వెల్ ఏర్పాటు చేయాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, అంగన్వాడి కేంద్రం వద్ద ఎప్రోచ్ రోడ్డు వేయించాలని మరియు పబ్లిక్ కులాయి వేయించాల్సిందిగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అర్హతలను బట్టి పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిల్ సభ్యులు రాములు ,వార్డు ఇన్చార్జి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు పెంపు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - భోగాపురం: "ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్" శీర్షికన విశాలాంధ్ర ప్రచురిం చిన వార్తకు విద్యుత్ అధికారులు స్పందించారు. చాకివలస గ్రామంలో విద్యుత్ ట్రాన్సఫార్మర్ తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా ఉందని విశాలాంధ్ర లో వచ్చిన కథనానికి విద్యుత్ ఎ.ఇ మస్తాన్ వలి చాకి వలస గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్సఫార్మర్ ఎత్తును పెంచారు. దీని పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటె వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని ఎ.ఇ మస్తాన్ వలి తెలిపారు.

స్నేహశీలి కెంబూరి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు

విశాలాంధ్ర - విజయనగరం : బొబ్బిలి మాజీ ఎంపి కెంబూరి రామ్మోహనరావు మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చీపురుపల్లి ఎమ్మెల్యేగా, ఎంపిగా కెంబూరి సేవలు ప్రజల మన్ననలందు కున్నాయన్నారు. కెంబూరి అందరితో స్నేహ భావంతో మెలిగే వారని పేర్కొన్నారు.

వరి నాట్లపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - శృంగవరపుకోట: శృంగవరపుకోట మండలం సంత గౌరమ్మ పేట గ్రామంలో వి ఏ ఏ రవిచంద్ర మరియు వివేక్ ఆధ్వర్యంలో వరి పంటను వరుసలలో నాటే పద్ధతిలో గురించి రైతు రాయవరపు మని మంజుల యొక్క పొలంలో వరి నాట్లు చేయడం జరిగింది. వరి నాట్లు వేసే సమయంలో ప్రతి 20 మీటర్లకు ఒక వరుస బాటను ఉంచాలని తద్వారా వ్యవసాయ క్షేత్రంలో పంట పొలాలకు ఎరువులు పిచికారి పురుగు మందులు పిచికారి చేయటానికి అవకాశం ఉంటు ందని, పంటకి గాలి వెలుతురు సక్రమంగా తగులు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది కోటి, రామలక్ష్మి పాల్గొన్నారు.

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర - రామభద్రపురం: మండలంలోని 22 గ్రామపంచాయతీలలో 57 ప్రభుత్వ పాఠశాలలకు గురువారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాదరావు తెలిపారు. 21 పాఠశాలలో ఏకగ్రీవంగా చైర్మన్ వైస్ చైర్మన్ లను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. 36 పాఠశాలలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ పాఠశాలలకు చైర్మన్ వైస్ చైర్మన్ లు ను ఎన్నుకొని వారితో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగిందని అన్నారు. అలాగే ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ కమిటీ సభ్యులతో కూడా మొదటి సమావేశంనిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే ప్రశాంతంగా ఎన్నికల జరిపినందుకు ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు ఎంఈఓ తెలిపారు.

సర్పంచులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సర్పంచులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జి రామారావు సూచించారు. నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ శిక్షణ తరగతులను ఎంపీడీఓ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ ఈ శిక్షణ తరగతులు కొనసాగుతాయని ఎంపీడీఓ వెల్లడించారు. సర్పంచులు పంచాయతీ ల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ఎంఓటిలు, సర్పంచులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా స్కూల్ మేనేజ్మెంట్ ఎన్నికలు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెల్లిమర్ల మండలంలో గురువారం నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 73 పాఠశాలలకు గాను 70 పాఠశాలలు లో ఎన్నికలు విజయవంతంగా ముగిశాయని ఎంఇఓ యుఎస్ఎన్ మూర్తి వెల్లడించారు. మూడు పాఠశాలల్లో ఎన్నిక వాయిదా పడిందని చెప్పారు. జరజాపుపేట ఉన్నత పాఠశాల ఎన్నిక కోరం లేక వాయిదా పడింది. గుషిణి ప్రాథమిక పాఠశాలలో అనివార్య కారణాల వలన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడిందన్నారు. బొప్పడాం ఉన్నత పాఠశాలలో ఎన్నికైన 15 మంది సభ్యుల కోరిక మేరకు, చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేసినట్లు చెప్పారు.

పురుగు మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - రామభద్రపురం: పురుగుల మందు సేవించి ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బూసాయా వలస గ్రామానికి చెందిన నడగాన రమణ బుధవారం మధ్యాహ్నం భార్య జయంతో కలిసి పొలం కి వెళ్ళాడు. అక్కడ బీరపాదులు ఎత్తితుండగా పురుగుల మందు డబ్బా సేవించి కింద పడిపోయాడు. ఈ విషయం గమనించిన భార్య బంధువులు సహాయంతో బాడింగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. అక్కడ డాక్టర్లు ప్రాథమిక వైద్యం జరిపి మరింత మెరుగైన వైద్యం కొరకు విజయనగరం కేంద్రాస్పత్రికి 108తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆరికతోట సమీపంలో గురువారం రమణ మృతి చెందాడని అన్నారు. భార్య విజయం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఈయన మృతి చెందడానికి కారణం గత కొన్ని రోజుల క్రితం కుమారుడు సురేషు ఉరి వేసుకుని చనిపోవడంతో మనస్థాపం చెంది రమణపురుగుల మందు సేవించాడని అన్నారు.

నాలుగో డివిజన్లో కమిషనర్ ఎంఎం నాయుడు పర్యటన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 4వ డివిజన్ పూల్ బాగ్ ప్రాంతంలో జరిగిన వార్డు పర్యటన కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు, స్థానిక కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. డివిజన్ లో వివిధ ప్రాంతాలలో పర్యటించిన కమిషనర్ స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఆ ప్రాంతంలో ప్రధాన గెడ్డవాగు పూడికితీత పనులను ఆసాంతం పరిశీలించారు. దాదాపు 35 సంవత్సరాలుగా పూడికను తొలగించకుండా నిరుపయోగంగా ఉన్న వాగునకు జెసిబిల సహాయంతో భారీ ఎత్తున పూడిక తీత పనులు చేపట్టారు. ఈ ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ కనపరచిన పారిశుద్ధ్య పర్యవేక్షకుడు రామకృష్ణను కమిషనర్ అభినందించారు. నిరుపయోగంగా ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారాలు పెరిగి పోవడానికి చూసి సంబంధిత కార్యదర్శులను పై మండిపడ్డారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి చేరుకొని అక్కడ పిల్లలకు అందుతున్న విద్య, నైపుణ్య శిక్షణ పరిశీలించారు. అయితే పిల్లల్లో ఆశించినంత విద్యా ప్రమాణాలు మెరుగు పడలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో కమిషనర్ ఎంఎం నాయుడు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గురువారం వార్డు పర్యటన చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా 4వ డివిజన్లో వార్డు పర్యటన చేపట్టమన్నారు. స్థానిక సమస్యలను తెలుసుకొని వెనువెంటనే పరిష్కరించే దిశగా వార్డు పర్యటనలు దోహదపడతాయని అన్నారు. 35 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న గెడ్డ ప్రాంతాన్ని యుద్ధ ప్రాతిపదికన పూడిక తీత పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. డివిజన్ కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ తాము కోరిన వెంటనే గెడ్డ లో పూడికతీత ప్రక్రియనూ అధికారులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలకు మెరుగైన పాలన అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, వివిధ విభాగాల అధికారులు, పారిశుద్ధ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ఎన్నికలను మించిన ఎస్ఎంసి ఎన్నిక

విశాలాంధ్ర - మెంటాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న ఎస్ఎంసి కమిటీ ఎన్నికలు రాజకీయ పార్టీలను తలపించిన ఎన్నికలుగా అభి వర్ణించడంలో అతిశయోక్తి లేదని చెప్పాలి. రాష్ట్రవ్యాప్తంగా గురువారం జరిగిన ఎస్ఎంసి ఎన్నికలలో మండలానికి సంబంధించి ప్రాథమిక పాఠశాలలు 50 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు ఐదు జిల్లా పరిషత్ పాఠశాల 11 ఏపీ మోడల్ స్కూల్ ఒకటి కస్తూర్బా పాఠశాల ఒకటి గిరిజన ఆశ్రమ పాఠశాల ఒకటి తదితర మొత్తం పాఠశాలలు 66 కి పెద్ద మేడపల్లి గ్రామంలో గల ఏపి మోడల్ స్కూల్ ఎన్నిక వాయిదా పడింది.ఏ.పి మోడల్ స్కూల్లో కోరం సరిపోకపోవడంతో ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నె మోహన్ రావు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించటానికి వివిధ ప్రభుత్వాలు పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీలను ఏర్పాటు చేసి తగు భద్రత కల్పిస్తున్న ఎన్నికలు కూడా వివిధ రాజకీయ పార్టీలు పాల్గొ నే సార్వత్రిక ఎన్నికలకు సాటి లేదనిపించింది. ఏ.పిమోడల్ స్కూల్ లో ఎన్నిక సమయంలో పోలీస్ సహకారం లేకపోవడంతో గ్రామంలో గల వివిధ వర్గాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఒకరిపై ఒకరు విరుసుకు పడటంతో కొంచం ఉపాధ్యాయ సిబ్బందికి ఇబ్బంది కలిగింది. ఈ సందర్భంగాఏ.పి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించడంలోఉపాధ్యలు ఎంతో కష్టపడ్డారని ఎన్నెన్నో గొడవల మధ్య ఎన్నికలు జరుగుతున్న క్రమంలో కోరం సరిపోక నిబంధనల మేరకు ఎన్నికలు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

గోపాలపల్లి గ్రామంలో గ్రామదర్శిని

విశాలాంధ్ర - శృంగవరపుకోట: మండలం గోపాలపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గురువారం నిర్వహిస్తున్న గ్రామదర్శిని కార్యక్రమం లో భాగంగా గోపాలపల్లి గ్రామ సచివాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు గ్రామదర్శిని నోడల్ ఆఫీసర్ పి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మురళీకృష్ణ మాట్లాడుతూ గోపాలపల్లి గ్రామ సచివాలయ పరిధిలో సమస్యలను అక్కడకక్కడే పరిష్కరించే ఒక మంచి కార్యక్రమం గ్రామదర్శిని అని పేర్కొన్నారు అదేవిధంగా పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి మండల స్థాయి అధికారులతో గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని మధ్యాహ్నం రెండు గంటల వరకు పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలపై వినతులను ఇవ్వవచ్చని వినతి పత్రంతో పాటు ఆధార్ కార్డు జత చేసినట్లయితే ఆ సమస్యని వెనువెంటనే తగిన అధికారి పరిష్కరిస్తారని తెలియజేశారు గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న మంచినీటి మరియు విద్యుత్తు డ్రైనేజీ వంటి సమస్యలు ఉన్నాయని దీనిని పరిష్కార దిశగా గ్రామ సందర్శన ప్రోగ్రాం ఉండాలని కోరారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు నోడల్ ఆఫీసర్ పి మురళీకృష్ణ మండల అధికార బృందంతో కలిసి గోపాలపల్లి మరియు కే.గోపాలపల్లి గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడి మరియు ఎంపీపీ పాఠశాల అదేవిధంగా పౌరసరఫరాల దుకాణం, మరియు గ్రామంలో గల వివిధ విభాగాలను తనిఖీ చేసి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సాంబశివరావు మరియు ఎమ్మార్వో అరుణకుమారి ,మండల విద్యా, వైద్య, విద్యుత్తు, పంచాయతీరాజ్, వెలుగు, మరియు వివిధ శాఖల మండల అధికారులు, గోపాలపల్లి గ్రామ సచివాలయ కార్యదర్శి శ్రావణ్ తో పాటు సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

కమిటీలన్నీ టీడీపీ కూటమి ఆధీనంలోనే.. ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసీ కమిటీల ఎన్నికలు

విశాలాంధ్ర-జామి: పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు మండలంలో గురువారం ప్రశాంతంగా ముగిసాయి. గత 8 రోజులుగా చర్చానీయాంశంగా మారిన ఈఎన్నికలలో చివరకు టీడీపీ కూటమి అభ్యర్థులు గెలుపొందారు. దీంతో మండలంలో అక్కడకక్కడ వేళ్ళపై లెక్కపెట్టే స్థాయిలో వైసీపీ గెలవగా మెజారిటీ కమిటీలన్నీ టీడీపీ కూటమి ఆధీనంలోకి వెళ్ళిపోయాయి. మండలంలో మొత్తం 51 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉండగా అన్నింటా టీడీపీ కూటమి తమ సత్తాను నిరూపించుకుంది. వైసీపీ తరుపున పోటీ పెట్టేందుకు సైతం అభ్యర్థులు లేకపోవడంతో ఏకగ్రీవంగా కమిటీలను ఎంపిక చేసుకోవాల్సి వచ్చింది. 37 పాఠశాలల్లో ఏకగ్రీవం కావడంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రధానమైన జామి, కుమరాం, అలమండ, లొట్లపల్లి, విజినిగిరి ఉన్నత పాఠశాలల కమిటీలు టీడీపీకి దక్కాయి. అలాగే కుమరాంలోని ప్రాథమిక పాఠశాల కమిటీని జనసేనకు కేటాయించారు. ఇక మండలంలోని చింతాడ, మాధవరాయమెట్ట, జన్నివలస, వెన్నె గ్రామాలలోని ప్రాథమిక పాఠశాల కమిటీలు వైసీపీ వర్గీయులు దక్కించుకున్నారు. మండల కేంద్రంలోని ప్రధానమైన ఉన్నత పాఠశాలలో కమిటీ ఎన్నిక పోటీ లేకపోవడంతో ఏకగ్రీవంగా జరిగింది. టీడీపీ కూటమి నేతలు బండారుపెదబాబు, వర్రిరమణలు తమ నేతలతో సంప్రదించి కమిటీని ముందుగానే నిర్ణయించు కున్నారు. చైర్మన్‌గా కొత్తలి శ్రీను, వైస్‌చైర్మన్‌గా వాకపల్లి సత్యవతిలను ఎన్నుకున్నారు. ఎన్నికలు నిర్వహిస్తున్న పాఠశాలల్లో ఎంఇవో-1 జె.జయశ్రీ, ఎంఇవో-2 జి.గంగరాజులు పర్యవేక్షణ చేసారు. ఇక సమస్యాత్మకంగా గుర్తించిన చింతాడ, జామి మాధవరాయమెట్ట పాఠశాలల వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు. జెడి వలసలో టీడీపీ స్థానిక స్కూల్ కమిటీని భారీ మెజారిటీతో గెలుచుకుంది.

సమస్యల పరిష్కారానికే గ్రామ సందర్శన

విశాలాంధ్ర - చీపురుపల్లి: గ్రామపంచాయతీలో నెలకొన్న అన్ని విభాగాలకు చెందిన సమస్యలను గుర్తించి వాటికి సత్వర పరిష్కారం చూపేందుకే గ్రామ సందర్శన కార్యక్రమం చేపడుతున్నామని చీపురుపల్లి మండల నోడల్ అధికారి ఎం .రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని పేరు గ్రామంలో మండల ప్రత్యేక అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ వారి ఆధ్వర్యంలో గ్రామ సందర్శన జరిగింది. ఈ గ్రామ సందర్శనలో భాగముగా గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలు, మిడ్ డే మీల్, అంగన్ వాడీ సెంటర్లు మొదలగు ప్రభుత్వ కార్యాలయాలు సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం వంటకాలను పరిశీలించారు. మధ్యాహ్నం భోజన పథకం భోజనాలు ఎలా ఉన్నాయని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. భోజనాలు నాణ్యత ప్రమాణాలను పరిశీలించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను కూడా పరిశీలించారు. అలాగే గ్రామంలో రహదారులు పరిస్థితిని పరిశీలించి స్థానిక నాయకులతో సమీక్షించారు. ఈ కార్యక్రమములో తహసీల్దార్ ఎన్ రాజారావు, ఎంపీడీవో డి శ్వేత, విస్తరణాధికారి, ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

నాటుసారా నిర్మూలనకు విస్తృత దాడులు చేపట్టాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లాలో గంజాయి, నాటుసారా నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టి, వాటి నిర్మూలనకు విస్తృత దాడులు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్ఈబి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మట్లాడుతూ - గ్రామ స్థాయిలో గంజాయి, నాటుసారా మరియు ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, నాటుసారా తయారీ, రవాణా, అమ్మకాలను నియంత్రించేందుకు గ్రామ స్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సారా తయారీకి, అమ్మకాలకు అలవాటుపడిన నిందితులను జిల్లా వ్యాప్తంగా గుర్తించి, వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, నాటుసారా అమ్మకాలు, తయారీకి పాల్పడకుండా ఉండేందుకు వారిపై బైండోవరు కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో నాటుసారా తయారీ, గంజాయి అక్రమ రవాణాపై క్షేత్ర స్థాయిలో నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. మారుమూల ప్రాంతాల్లో బెల్లం ఊటలను గుర్తించి, ధ్వంసం చేసే కేసుల్లో నిందితులను గుర్తించాలని, వారిపై చర్యలు చేపట్టాలన్నారు. గతంలో గంజాయి, నాటుసారా అక్రమ రవాణలో అరెస్టుకాబడిన నిందితులను విచారణ చేసి, అక్రమ రవాణ మూలాలను గుర్తించి, అందుకు బాధ్యులైన వారిని కూడా ఆయా కేసుల్లో నిందితులుగా చేర్చాలని ఆదేశించారు. గ్రామా స్థాయిలో బెల్టుషాపులపై అకస్మిక దాడులు నిర్వహించి ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. దర్యాప్తులో ఉన్న కేసులో నాన్ బెయిలబుల్ వారెంట్లను ఎక్జిక్యూట్ చేయాలని ఆదేశించారు. దర్యాప్తులో ఉన్న కేసుల్లో దర్యాప్తును వేగవంతంగా పూర్తిచేసి, కోర్టులో నిందితులపై అభియోగ పత్రాలను దాఖలు చేయాలని ఎస్ఈబి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ ఆస్మా ఫర్హీన్, అసిస్టెంట్ కమీషనరు, ఎన్ఫోర్సుమెంటు సూపరింటెండెంట్లు మరియు ఇతర ఎస్ఈబి అధికారులు పాల్గొన్నారు.

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - సంతకవిటి: గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ గ్రామ వార్డు సచివాలయ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుగుబెల్లి కిరణ్ కుమార్ కోరారు. మండల కార్యాలయంలో ఆత్మీయ సమావేశ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగే గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని అన్ని జిల్లాల ముఖ్యులతో విజయవాడ రేపు సమావేశం జరుగుతుందని ఆ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. అన్ని జిల్లాల గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు డెమొక్రటిక్ అసోసియేషన్ ముఖ్యులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి ఎంతో అనుభవం కలిగిన వక్తలు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షులు ఆయన ముప్పాళ్ళ నాగేశ్వరరావు, బాజీ పఠాన్, రాష్ట్ర అధ్యక్షులు - ఏపిసిపిఎస్ ఇఎ ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిలుగా విచ్చేయుచున్నారని తెలిపారు. వారి సూచనలు మన ఉద్యోగ సంఘాల నడపడానికి, నిర్మాణానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు., మన డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు అన్ని జిల్లాల బాధ్యులు తప్పనిసరిగా సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, దిల్లీప్, సంఘ సభ్యులు సురేంద్ర, దరసదా, చెందు,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం:ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, జిల్లా ఇన్‌ఛార్జి గిరిజన సంక్షేమాధికారి బి.రామానందం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగే ఈ ఉత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ముఖ్య అతిధిగా హాజరవుతారని, విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఇతర ప్రముఖులు, పలువురు అధికారులు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

ప్రశాంతంగా విద్యా కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర - మెరకముడిదాం: మండలంలో ఉన్న 73 ప్రాథమిక ,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యా కమిటీ ఎన్నికలకు 55 పాఠశాలల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. 13 పాఠశాలలకు ఎన్నికలవ్వగా, 5పాఠశాలలు కోరం లేక వాయిదా పడ్డాయి.కోరం లేక వాయిదా పడిన పాఠశాలలో శాతం వలస ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల,ఉత్తర వెల్లి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల, భీమవరం ప్రాథమిక పాఠశాల ఉన్నాయి. ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు బుద రాయవలస ఎస్ఐ బి.లోకేశ్వర్ ఆధ్వర్యంలో సిబ్బంది పగడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియలో ప్రత్యేక అధికారి శ్రీధర్ రాజా,మండల రెవెన్యూ తాసిల్దార్ అజు రఫీ జాన్,మండల అభివృద్ధి అధికారిని పావని, ఉప తాసిల్దార్ గిరిధర్,మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్ మరియు ధర్మ శ్రీ పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా జైరాజ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ విద్యా శాఖ ఎన్నికల్లో భాగంగా గురువారం విజయనగరం అయ్యప్ప నగర్ ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో సీనియర్ జర్నలిస్టు సీహెచ్ సింహాద్రి(జైరాజ్) ఛైర్పర్సన్ గా ఎన్నికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ రుక్సానా పర్వీన్ తెలిపారు. వైస్ ఛైర్పర్సన్ గా పి మాధవి ఎన్నికైనట్లు ఆమె పేర్కొన్నారు. ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయని తెలిపారు. ఆరు నుంచి పది తరగతుల్లో ఒక్కో తరగతి నుంచి ఇద్దరు మహిళలు, ఒక పురుషుడిని తల్లిదండ్రుల ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అలా ఐదు క్లాస్ ల నుంచి పది మంది మహిళలు, ఐదుగురు పురుషులతో కలిపి పదిహేను మంది సభ్యులతో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నిక కాగా, ఆ బాడీ సభ్యులంతా కలిసి ఓటింగ్ ప్రక్రియ ద్వారా కమిటీ ఛైర్పర్సన్ గా సింహాద్రి జైరాజ్ ను, వైస్ ఛైర్పర్సన్ గా పి మాధవిని ఎన్నుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన తొలి సమావేశానికి స్థానిక కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ ముచ్చులయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమానికి టిడిపి డివిజన్ ఇన్చార్జి పార్వతీ, వైసిపి డివిజన్ ఇన్చార్జి మచ్చు శ్రీనివాస్ రావు హాజరై కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించారు.

ఘనంగా ఆర్‌విజికె రంగారావు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - బొబ్బిలి : ఘనంగా ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) తండ్రి స్వర్గీయ రాజా ఆర్‌విజికె రంగారావు 98వ జయంతి సందర్భంగా తారకరామా కాలనీ రోడ్డులో షాదీ ఖానా ఎదురుగా ఉన్నటువంటి రాజకుటుంబం యొక్క బృందావనంలో స్వర్గీయ రాజావారి స్మృతి వనానికి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కేకే రంగారావు (బేబినాయన) ఘనంగా నివాళులు అర్పించారు.

కోడూరులోని మూడు యాజమాన్యం కమిటీల్లో టిడిపి మద్దతుదారులదే విజయం

విశాలాంధ్ర - బాడంగి: మండలం కోడూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మరోసారి తన పట్టును నిలుపుకుంది. పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులు విజయ ఢంకా మోగించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మన్ గా కోట సింహాచలం (మహిళ), వైస్ చైర్మన్ గా కిలారి రాము ఎన్నికయ్యారు. అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (కొల్లివీధి) యాజమాన్య కమిటీ చైర్మన్ గా ఉత్తరావల్లి గణేష్, బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా తియ్యాలా ఫకీర్ ఎన్నికయ్యారు. వీరిని టిడిపి బీసీ సాధికారత జిల్లా కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు, పార్టీ నాయకులు మరిపి రమేష్, కొల్లి చిన్నంనాయుడు, కొల్లి సత్యారావు, రెడ్డి రాజారావు అభినందించారు. ఈ ఎన్నికలను టిడిపి, వైఎస్ఆర్సీపీ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో పాఠశాలల వద్ద కోలాహలం నెలకొంది. స్థానిక ఎన్నికలను తలపించినట్టు అర్హులంతా ఓటు హక్కును వేయించుకున్నారు. మూడు పాఠశాలల్లో టిడిపి మద్దతుదారులు విజయం సాధించారు.

ఎడ్ల ఆదిరాజు ఆశయాలను కొనసాగించాలి



విశాలాంధ్ర - విజయనగరం టౌన్: దివంగత ఎడ్ల ఆదిరాజు ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు సుంకర సతీష్ కుమార్ అన్నారు. గురువారం దివంగత ఎడ్ల ఆదిరాజు ఐదవ వర్ధంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి ప్రేమ సమాజంలో వృద్ధులకు, అనాధలకు రొట్టు పళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు సుంకర సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆయన గడిచిన 30 సంవత్సరాల పైబడి కాంగ్రెస్ పార్టీకి చేసినటువంటి సేవలు ఎనలేనివన్నారు. ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కొనసాగించాలన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - రాజాం: రాజాంలో జరుగుతున్న అన్న క్యాంటీన్ పనులు ఎమ్మెల్యే కోండ్రు పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న క్యాంటీన్ వల్ల పేదలకు చాలా మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ అన్నారు.

కుసుమూరు ఎంపీయుపి స్కూల్ ఎన్నిక వాయిదా

విశాలాంధ్ర తెర్లాం: మండలంలో ఉన్న9 జిల్లా పరిషత్ హై స్కూల్, ఎంపీపీ యూపీ స్కూల్ 8 ఎంపీపీ స్కూల్48, కుమ్మరి పేట కేజీబీవీ, పెరుమాలి మోడల్ స్కూల్ కు గురువారం, స్కూల్ కమిటీ చైర్మన్, గా అద్దూరు రామినాయుడు ఎన్నికయ్యారువైస్ చైర్మన్ ఎన్నికలు ఆయా స్కూల్ ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జరిగాయని, కోరం లేక కుసుమూరు ఎంపీయుపి స్కూల్ ఎన్నిక వాయిదా వేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి జె త్రినాధరావు తెలిపారు.